ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones 4212, 7434

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
పచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం! వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

సంపుటి 14 :: సంచిక 10 | విజయవాడ, జులై 10, 1973 మంగళవారం | 4 పేజీలు :: 16 పైసలు

122762

"ఇండో-పాకిస్తాన్ చర్చలకు అనువైన తేదీగా జులై 24"

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య అంగీకారం కుదిరినట్టు ఢాకా నుంచి స్వదేశానికి బయలుదేరుతూ హక్సార్ ప్రకటన

సమావేశస్థలంగా న్యూఢిల్లీకి ఉభయదేశాలు ప్రాధాన్యమిస్తున్నట్టు ప్రధాని ప్రత్యేకదూత వెల్లడి

ఢాకా, జులై 9—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరగనున్న చర్చలకు జులై 24వ తేదీ అనువైనదని ఇండియా, బంగ్లాదేశ్‌లు పరస్పరం అంగీకారానికి వచ్చినట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రత్యేకదూత శ్రీ పి. ఎన్. హక్సార్ నేడిక్కడ ప్రకటించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంతో వారు రోజుల పాటు సంప్రతింపులు జరిపిన తర్వాత ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళేముందు శ్రీ హక్సార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇండో-పాకిస్తాన్ చర్చలకు అనువైన స్థలాలని న్యూఢిల్లీకి ఇండియా, బంగ్లాదేశ్‌లు ప్రాధాన్యమిస్తున్నట్టు తెలియజేశారు.

అయితే, ఈ సమస్యపై పాకిస్తాన్ గట్టి పట్టుదల చూపిన పక్షంలో ఇస్లామాబాద్‌కు, కరాచీకి లేదా వారికి ఇష్టమైన ఏ ప్రదేశానైనా వెళ్ళడానికి తాము సంసిద్ధంగా వున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ హక్సార్ స్పష్టం చేశారు.

ఇండో-పాకిస్తాన్ చర్చలకు వీలైనంత దగ్గర లేదీ ఇండియా, బంగ్లాదేశ్‌లు సూచించడం 1971 డిసెంబర్ యుద్ధంవల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుకొనడానికి ఉభయదేశాలు చూపుతున్న ఆతురతను, ఇష్టతను మాత్రమే రుజువుచేస్తున్నవని శ్రీ హక్సార్ పేర్కొన్నారు.

ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన ప్రాతిపదికపై పరిష్కార సమస్యలను పరిష్కరించుకొనడానికి పాకిస్తాన్ సంసిద్ధం కావాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు.

శ్రీ హక్సార్‌కు సమావేశయింలో బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఇనయత్ కరీమ్ ఇతర ఉన్నతాధికారులు, ఇండియాలో బంగ్లాదేశ్ హైకమిషనర్ డాక్టర్ ఎ. ఎస్. మరిక్, బంగ్లాదేశ్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ సుబిమారీ రాయ్, ఇతర ఢాకా దౌత్యాధికారులు వీడ్కోలు చెప్పారు.

శ్రీ హక్సార్ పెంట ఢాకా వచ్చిన భారతీయ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ఇద్దరు ఉన్నతాధికారులైన శ్రీ కె.పి.ఎస్. మీనన్, శ్రీ అశోక్ చిట్‌లు కూడా అదే విమానంలో కలకత్తామీదుగా ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్‌తో ఇతర అధికారులతో తాను జరిపిన చర్చల గురించి ప్రస్తావిస్తూ, తాము పరస్పరం అంగీకార యోగ్యమైన ఒప్పందానికి వచ్చామని శ్రీ హక్సార్ చెప్పారు.

తమ ప్రతిపాదనను పాకిస్తాన్ అమోదించకపోతే, యుద్ధ నష్టపరిహారం కిస్తీల్లో మూడు దేశాలు పంచుకొంటున్న ఇతర మానవతా పూర్వక సమస్యల పరిష్కారం పట్ల పాకిస్తాన్ లవలేశమైనా ఆసక్తి చూపడం లేదని భావించవలసి రాగలదని వ్యక్తిగతంగా తాను అభిప్రాయపడుతున్నట్టు శ్రీ హక్సార్ తెలియజేశారు.

త్వరలో జరగనున్న చర్చలలో బంగ్లాదేశ్, ఇండియాలదే పైచేయి కాగలదా అని ప్రశ్నించగా, అట్టి ప్రస్తావనైనా విషయాలపై వ్యాఖ్య చేయకుండా వుండడం ఉభయ దేశాలకు శ్రేయస్కరమని శ్రీ హక్సార్ అన్నారు.

పాకిస్తాన్‌తో చర్చలు ప్రారంభమయ్యే ముందు తిరిగి ఇండియా, బంగ్లాదేశ్‌లమధ్య చర్చలు అవసరం కాగలదా అని మరొక ప్రశ్నించగా, సంయుక్త సంప్రతింపులు ఎప్పుడు, ఎక్కడ అవసరమని భావిస్తే అందుకు తాము సంసిద్ధం కాగలమని శ్రీ హక్సార్ బదులు చెప్పారు.

బంగ్లాదేశ్ తన మౌలిక పెట్టుబడి కలుపుకుంటుందని, యుద్ధ నష్టాలపై 195 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బందిని విడుదల చేయడానికి బంగ్లాదేశ్ సంసిద్ధం కాగలదని ఢాకా చర్చలలో వెల్లడైంది.

ముజిబ్‌తో హక్సార్ చర్చలు

శ్రీ హక్సార్ నేటి ఉదయం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌తో చర్చలు జరిపారు.

పాకిస్తాన్‌తో చర్చలు జరిపే విషయంలో శ్రీ హక్సార్ చేసిన సూచనలకు షేక్ ముజిబ్ పూర్తి అంగీకారాన్ని ప్రకటించినట్టు తెలుస్తున్నది.

షేక్ ముజిబ్‌తో తాను జరిపిన చర్చల వివరాలను తెలియజేయడానికి శ్రీ హక్సార్ విలేకరులతో మాట్లాడుతూ ఆయనతో తాను అత్యంత ఉల్లేఖకరమైన, ఫలప్రదమైన సంభాషణలు జరిపినట్టు పేర్కొన్నారు.

పాకిస్తాన్ లోని కొత్తలేఖలో జులై 28వ తేదిన చర్చలు జరగాలని సూచించింది. ఈ తేదీ ఇండియాకు అనువుగా వుంటే బోవని, బంగ్లాదేశ్ ప్రధాని యుగోస్లావియా కెరడాల పర్యటనకు వెళ్ళనున్నందున అంతకు తేదిన అయితే సంప్రతింపులు జరపడం సాధ్యపడదని శ్రీ హక్సార్ అన్నారు.

"వీడెంతసేపు మా అత్త గారు, మామగారు, మరదళ్ళు అని చెబుతూవుంటాడు, తల్లి దండ్రులు లేరా?"

"మామగారి తరఫువాళ్ళు అమెరికా వెళ్ళారు, తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తున్నారు!"

లోకం తీరు

"మరొకసారి యుద్ధంలో ఇండియా గెలవబోదు"

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ప్రగల్భాలు

వాషింగ్టన్, జులై 9— బంగ్లాదేశ్ సమస్యపై 1971 లో జరిగిన యుద్ధంలో ఇండియా సాధించిన విజయం "కేవలం యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన" అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో వ్యాఖ్యానించారు. పాకిస్తాన్‌లో మరొక యుద్ధంలో గెలవడం సాధ్యమని అనుకొనరాదని ఇండియాకు ఆయన హెచ్చరికచేశారు.

"వాషింగ్టన్ పోస్ట్" పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

హిందువులను ముస్లిం, మొఘల్ శత్రువులు పెక్కుసార్లు ఓడించిన సంగతి ఇండియా గుర్తుంచు వాలని హెచ్చరించారు

"కడిచిన యుద్ధంలో మా ఓటమి ఒక యాదృచ్ఛిక సంఘటన మాత్రమే. మేము పాఠాలు నేర్చుకొన్నాము. ఒకసారి విజయం సాధించినంత మాత్రాన ఎల్లప్పుడు విజయం సాధించగలమని ఇండియా అనుకోరాదు.

ఇండియా ఉత్తరసరిహద్దుల హిమాలయ పర్వతాల నుంచి ఢిల్లీ వుదాన ప్రాంతాల వరకు జరిగిన దాడులను ఎవరైనా మరచి పోతే అది ఇండియాకే హానికరం.

ప్రెసిడెంట్ భుట్టో ఈ వారం అమెరికాలో పర్యటించవలసివుంది. అయితే తన పర్యటన లక్ష్యమేమిటో ఆయన ఇంటర్వ్యూలో చెప్పలేదు.

అయితే, అమెరికాతో ఇండియా సంబంధాలకంటె పాకిస్తాన్ సంబంధాలే మెరుగైనవని రుజువు చేయడానికి ప్రెసిడెంట్ భుట్టో ప్రయత్నించే అవకాశం వున్నట్టు వాషింగ్టన్ పోస్టు విలేకరి లెస్లీ స్టాహ్ల్ వ్రాశాడు

ధాలా పతనం ఇండియా పతనానికి ప్రారంభమట

1971 యుద్ధంలోవలెనే ఇండియా మరొకసారి పొరబాట్లు చేసినట్లు భుట్టో అన్నారని సిబ్బన్ వ్రాశారు.

"ఇండియా చేసిన పొరపాటు తప్పకుండా ఇప్పుడు బెంగాల్ కొరివిలో నేలకు పెట్టడం. పాకిస్తాన్ పట్ల కక్షసాధింపుతో ఇండియా బెంగాల్ వ్యవహారంలో కలుగజేసుకొని వుండవలసి. ది కాదు. ఢాకా పతనం ఇండియా పతనానికి ప్రారంభం" అని భుట్టో అన్నారట.

పాకిస్తాన్‌ను సమర్థించినందుకు చైనాను భుట్టో స్తుతించాడు అయితే, ఇండియా చైనా శత్రుత్వం నుంచి లబ్ధిపొందడానికి అన్న దేశం నిశ్చయించినదన్న వాదనను ఖండించాడు.

బంగ్లా గుర్తింపు సమస్య

న్యూఢిల్లీ, జులై 9—నేటి పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టే తీర్మానానికి అర్థం బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి నిశ్చయించడం కాదని ప్రెసిడెంట్ భుట్టో ప్రకటించినట్టు రేడియో పాకిస్తాన్ నేటి ఉదయం వ్యాఖ్యానించిం.

దేశ ఇస్లామిక్ భావ ఆధారమైన సందర్భంగా నిన్న ఒక సభలో ప్రసంగిస్తూ "దేశ ప్రయోజనానికి ఉపయోగమని తోచినపుడు బంగ్లాదేశ్‌ను గుర్తించడం జరుగుతుందని అన్నాడు

బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యపట్ల ప్రతి పక్షాలు జరిపిన దుష్ట ప్రచారం వ్యక్తం చేసినట్టు పాక్ రేడియో పేర్కొన్నది.

నేపాల్ సెక్రటేరియెట్ దగ్ధం

కాఠ్మాండూ, జులై 9—నేపాల్ సెంట్రల్ సెక్రటేరియెట్‌లో పాలా భాగం నేడు జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది.

సింహా దర్బార్ భవనంలో ఎయ్యి గదులున్నాయి.

నేపాల్ ప్రభుత్వానికి చెందిన ముఖ్యమైన అధికారులన్నీ ఆ భవనంలోనే వున్నాయి.

అగ్నిప్రమాదం జరగడానికి కారణాలేవో తెలియడం లేదు అయితే, మంటలు మొదటగా విద్యుచ్ఛక్తి శాఖ నుంచి అధ్వాన్తి ఒంటిగంట వేళ ప్రారంభమైనాయి.

మంటలు ప్రారంభమైన పది గంటల అనంతరం వరకు కూడా ఇంకా చల్లారలేదు. ప్రధాన మంత్రి, పరిశ్రమల మంత్రిత్వశాఖ తదితర ముఖ్యమంత్రిత్వశాఖల కార్యాలయాలకు మంటలు వ్యాపించాయి.

సైన్యం, పోలీసులు, అగ్నిమాపకదళాలు ప్రత్యేకయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. సెక్రటేరియెట్‌లోని పెక్కు భాగాలు దగ్ధమైనాయి

అయితే అంతిమంగా భవనం కప్పుకు వంద మీటర్ల ఎత్తున ప్రజ్వరిలిన మంటలు, పొగ మబ్బులూ వరకు కనిపిస్తున్నాయి.

మంటలను గురించి వివరాలను వేడు చేయడానికి సైనిక దళాలు ఆ భాగాలను వేడుచేస్తున్నాయి.

సాగర్ తాల్వాలకు నేడే నీరు విడుదల

గుంటూరు, జులై 9—నాగార్జునసాగర్ కాలువలకు రేపే నీరు విడుదల చేస్తానని గవర్నర్ సంకేతాలు శ్రీ హెచ్. సి. సేన్ గత రాత్రి ప్రజలవద్ద చెప్పారు.

అయితే అధికారులు సమావేశంలో ప్రసంగిస్తూ, వచ్చే సంవత్సరం నుంచి జూన్ నెలలోనే నాగార్ కాలువలకు నీరు విడుదల చేస్తారని అయన పేర్కొన్నారు.

నల్గొండ జిల్లాలో నేడే నాగార్జున సాగర్ జలాల విడుదల

నల్గొండ, జులై 9— కాలువలకు నాగార్జునసాగర్ నీరు ఈ నెల 10 తేదీన విడుదల చేయడం జరుగుతుందని నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. దుర్గయ్య ఇటీవల ఇక్కడ విలేకరులతో అన్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమం క్రింద చేపట్టిన పనులను పరిశీలించిన తరువాత ఇక్కడి గెస్ట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.

ఈ సంవత్సరం 1972 ఆగస్టు నుంచి మొదలు రెండు కోట్ల రూపాయల విలువకు 14,000 పనులను అమలు పరిచినట్టు పేర్కొన్నారు.

1500 పనులను పూర్తిచేసినట్టు, ఇందుకోసం 4 కోట్ల పైచిలుకు రూపాయలు వ్యయంచేసినట్టు పేర్కొన్నారు

మిగిలిన పనులను పూర్తిచేయడానికి 35 వేల మందిని నియోగిస్తున్నట్టు జిల్లా కలెక్టరు తెలియజేశారు.

శ్రీ శంకర గురుస్వామి

హైదరాబాద్, జులై 9— శ్రీ శంకర గురుస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సభ్యులుగా నియమించారు.

ఎన్. జి. ఓ.ల కోపరేటివ్ హౌసింగ్ కాలనీ

నల్లపాడువద్ద శ్రీ సరీన్‌చే శంకుస్థాపన

గుంటూరు, జులై 9— నల్లపాడు సమీపంలో ఎన్. జి. ఓ. ల కాలనీకి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలనీ నిర్మాణం తలపెట్టినందుకు, సుందరమైన ప్రాంతాన్ని ఎన్నిక చేసినందుకు అయన గుంటూరు జిల్లా కలెక్టరును, ఎన్.జి.ఓలను అభినందించారు. సాధ్యమైన మేరకు సహాయం చేస్తానని, ఎన్.జి.ఓ.ల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని శ్రీ సరీన్ వాగ్దానం చేశారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘ అధ్యక్షుడు ప్రెసిడెంట్, ఎన్. జి. ఓ. కాలనీ అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశ్వర్యు ప్రసంగం సమర్పించారు.

స్థానిక కార్యదర్శి శ్రీ ఉమామహేశ్వరరావు నివేదిక సమర్పించారు.

శ్రీ కొంతారావు వందన సమర్పణ చేశారు.

స్వయం ఉపాధికల్పన పథకం కింద నిర్మించే పారిశ్రామిక సదుపాయాల ఫ్యాక్టరీకి శ్రీ సరీన్ శంకుస్థాపన చేశారు.

కంపెనీ డైరెక్టర్ శ్రీ డి రామచారితరావు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఆటల అభివృద్ధికి శ్రీ సరీన్ చేసిన సహాయాన్ని కొనియాడారు.

ముఖ్యఅతిథికి, పథకానికి కలెక్టర్ శ్రీ జయధారరెడ్డి స్వాగతం చెబుతూ, జిల్లాస్థాయి కౌన్సిల్ ఆధ్వర్యాన జిల్లాలో ఆటల అభివృద్ధికి చేసిన కృషి వివరించారు.

శ్రీ సరీన్, శ్రీమతి సరీన్ గుంటూరు రెడ్‌క్రాస్ సంస్థ నిడుపటుకున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.

శ్రీమతి ఆయన జయధారరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన పథకం కలెక్టరు శ్రీ జయధారరెడ్డి అధ్యక్షత వహించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ ఉమామహేశ్వరరావు నివేదిక సమర్పించారు.

శ్రీ కొంతారావు వందన సమర్పణ చేశారు.

స్వయం ఉపాధికల్పన పథకం కింద నిర్మించే పారిశ్రామిక సదుపాయాల ఫ్యాక్టరీకి శ్రీ సరీన్ శంకుస్థాపన చేశారు.

బోటు ప్రమాదంలో నల్గురి దుర్మరణం

మైసూరు, జులై 9— కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌కు చెందిన ఒక మోటారు బోటు నిన్న ఉదయం ఇక్కడికి సుమారు 28 కిలోమీటర్ల దూరంలో నదిపూడు సమీపాన కావేరి నదిలో బోల్తాపడగా నల్గురు నీట మునిగిపోయి దుర్మరణం చెందినట్టు తెలుస్తున్నది.

శ్రీ జి ఆర్. ప్రసాద్, ముగ్గురు పని వారితోకలిసి నదినీటి ప్రవాహాన్ని తెలుసుకుని, రికార్డు చేయడానికి బోటులో వెళ్ళగా అది బోల్తాపడినట్టు తెలుస్తున్నది.

ఒక జవాన్ మినహా శ్రీ ప్రసాద్ బోటుడ్రయివరతో సహా ముగ్గురు ఇతరులు నదిలో కొట్టుకుని పోయినట్టు ఇక్కడికి వార్తలు అందాయి. పోలీసులు మృతి దహోళకోసం వెదుకుతున్నారు.

తిరువేంద్రం జిల్లాలో సంభవించిన మరణాలు ఉదర సంబంధమైన వ్యాధివల్ల కలిగినట్టివేగాని విద్యుత్ప్రవర్తకాదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఖండించారు

స్వయం ఉపాధికల్పన పథకాలకు సహాయం

కేంద్రం ఆరు కోట్లు మంజూరు చేసిందని, మరికొంత చేస్తుందని శ్రీ సరీన్ వెల్లడి

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి

గుంటూరు, జులై 9—స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్రానికి ఆరు కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసిందని, దాన్ని త్వరితగతిని వినియోగించుకొంటే కేంద్రం మరికొన్ని కోట్ల రూపాయలు మంజూరుచేయడానికి సిద్ధంగావున్నదని, నేటి ఉదయం ఇక్కడ అన్ని మంజూరు ఉత్తరాలు పిల్చాధికులకు అందచేస్తున్న సభలో రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి సరీన్ తెలియచేశారు.

గుంటూరు జిల్లాలో ఆగస్టు 15 లోపే నాటికి 1200 మందికి ఉపాధికల్పన పథకాలు అమలు చేయాలి. ఇప్పటికి 702 పథకాలకు అన్నిధ్రువీకరణలు ఆర్థికసహాయం చేసి గుంటూరుజిల్లా మొదటి స్థానం ఆక్రమించిందని అన్నారు.

ఈ పథకాలవల్ల "ప్రాంతీయం చేయడంవల్ల వచ్చే ఫలితాలను ఇప్పుడు పొందుతున్నామని అన్నారు. బ్యాంకులు ఈ అప్పులు మంజూరులోను, వసూళ్ళలోను శ్రద్ధచూపి ఈ పథకాలు విజయవంతం అవడానికి తోడ్పడాలని ఆయన కోరారు.

పరిశ్రమలను నిర్వహించే యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ అప్పులు తీసుకొన్నవారు త్వరితగతిని వాయిదాలలో అప్పులను చెల్లించి ఋణవిముక్తులై పరిశ్రమను స్వంతదాడులు కావాలని, దానితోపాటు ఆ పరిశ్రమను విస్తృతం చేయాలని అందువల్ల మరికొందరికి ఉపాధి కల్పనకు అవకాశం ఏర్పడగలదని అన్నారు

జిల్లా పారిశ్రామిక శాఖ లయన్సక్లబ్స్, బ్యాంకర్లు, ఇన్‌స్టిట్యూట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్వయం ఉపాధి కల్పన మంజూరు ఉత్తరాల ప్రదాన సభకు రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి కుమారస్వామిరెడ్డి అధ్యక్షత వహిస్తూ స్వయం ఉపాధికల్పన పథకాన్ని వివరించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయధారరెడ్డి జిల్లాలో పారిశ్రామిక శాఖ ప్రగతిని వివరిస్తూ గుంటూరుజిల్లాలో 702మందికిస్వయం ఉపాధి కల్పన పథకాలను మంజూరు చేశామని, వాటికి 1.0 22 లక్షల రూపాయిందడినదని, దాన్నివల్ల 2527 మందికిఉద్యోగావకాశాలు ఏర్పడగలవని అన్నారు.

శ్రీ జి. వి. పుట్టాపోత్తం ఉపాధికల్పన పథకానికి మంజూరు ఉత్తరాలు పుచ్చుకొన్నవారి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

లయన్సక్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. సోమశేఖరరావు స్వాగతం చెప్పారు

శ్రీమతి పుష్పా సరీన్ బహుమతులు అందించారు.

జై ఆంధ్ర నినాదాలు

రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్ అంధ్రక్రిస్టియన్ కళాశాల అడిటోరియంలోకి ప్రవేశించుచుండగా "జై ఆంధ్ర" నినాదాలు చేశారు.

ఆయన ఉపన్యసించడానికి లేచగానే మరల "జై ఆంధ్ర" నినాదాలు చేశారు. ఆ నినాదాలు సమానంగా రాష్ట్రంలో తాము ప్రతి ఒక్కరికి సమానంగా సేవ చేస్తామని, ఎన్నిసార్లు నినాదాలు చేసినా తాము వాటిని ఎట్టించుకొనమని అన్నారు.

రౌలుత్ శ్రీ సరీన్ జిల్లాలో తయారు అయిన పారిశ్రామిక వస్తువుల ప్రదర్శన ("మీ పరిశ్రమ తెలుసు" కొనండి) ప్రారంభించారు.

బాలుర అనాథ శరణాలయం ప్రారంభోత్సవం

నేటి ఉదయం ఇక్కడ రెడ్‌క్రాస్ సంస్థ సమావేశంలో అనాథబాలుర పునరావాస గృహమును శ్రీమతి పుష్పా సరీన్ ప్రారంభోత్సవం చేశారు.

గుజరాత్ పార్టీ నాయకుని ఎన్నిక

ప్రత్యర్థివర్గం అభ్యర్థిగా శ్రీ చిమన్‌భాయ్ పటేల్

అహమ్మదాబాద్, జులై 9— గుజరాత్ ప్రజాపరిషత్ సంస్థ శ్రీ చిమన్‌భాయ్ పటేల్ జులై 14వ తేదీ జరగనున్న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు ప్రత్యర్థివర్గం అభ్యర్థిగా నిలుచుతున్నారు.

ఈ మేరకు నిన్నరాత్రి జరిగిన ప్రత్యర్థి వర్గం సమావేశంలో నిర్ణయాన్ని తీసికొన్నారు.

ఈ నిర్ణయం ప్రకారం పార్టీ నాయకుని పదవికి శ్రీ పటేల్‌కు, ఏ విధానికి చెందని అభ్యర్థిగానున్న అర్థికమంత్రి శ్రీ కాంతిలాల్ మియాకు మధ్య పోటీ జరగనున్నవుంటుంది. శ్రీ మియాను కాంగ్రెస్ పార్టీలో అధికారవర్గం బలపరుస్తున్నది.

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ రమేష్ చంద్ర పర్మార్ పార్టీ నాయకత్వానికి శ్రీ పటేల్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించారు. దాన్ని అమోదించారు. ప్రత్యర్థివర్గం సమావేశానికి అధ్యక్షత వహించారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి పరిశీలకులుగా నియమితులైన విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిని శ్రీమతి ఎం. చంద్రశేఖర్ జులై 13వ తేదీన ఇక్కడికి రాగలరని విశ్వసిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో స్పీకర్‌తోపాటు మొత్తం 139 మంది సభ్యులు వున్నారు.

పార్టీలోని ఉభయ వర్గాలు తమకే మెజారిటీ కలదని వాదిస్తున్నాయి.

ప్రత్యర్థివర్గం సమావేశం శ్రీ పటేల్ నివాసంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నికకు అభ్యర్థిగా శ్రీ పటేల్ పేరు ప్రతిపాదించడం జరిగిందని డాక్టర్ అమరీ దేశాయ్ తెలియజేశారు.

కేరళ అసెంబ్లీలో గందరగోళం

స్పీకర్‌చే అరగంటసేపు సభ వాయిదా

తిరువనంతపురం, జులై 9— తిరువేంద్రం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో అకాల మరణాలు జరిగినట్టుగా ప్రతిపక్షాలు చేసిన ప్రకటన గురించి చర్చించడానికి నేడు కేరళ అసెంబ్లీలో ప్రవేశపెట్టగోరిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించడంతో సభలో పెద్దపెట్టున గందరగోళం చెలరేగింది.

ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ నిర్ణయంపట్ల తీవ్రవిమర్శ ప్రకటిస్తూ, సభా కార్యక్రమం కొనసాగడానికి వీలులేకుండా చేయగా స్పీకర్ శ్రీ కె. మొయ్దీన్‌కుట్టిహాజీ సభను దాదాపు అరగంటసేపు వాయిదా వేశారు.

తొలి ఆంధ్ర సినిమా

"మాయాబజార్" ప్రదర్శన

తొలి ఆంధ్ర సినిమా "మాయాబజార్" ప్రదర్శన ఈ నెల 13 నుంచి విజయవాడ రామకృష్ణ థియేటర్‌లో జరుగనుంది.

ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీ

ఆదాయం పెరుగుదల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ ఆదాయం ఈ నెల 1 నుంచి 7 వరకు 1 శాతం పెరిగినట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీ

ఆదాయం పెరుగుదల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ ఆదాయం ఈ నెల 1 నుంచి 7 వరకు 1 శాతం పెరిగినట్టు తెలుస్తున్నది.

తిరుపతి ఆలయం

ఆదాయం

తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయానికి నిన్న 3 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్టు తెలుస్తున్నది.

1973 జులై 10 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ దశమి
దశమీ: ఉ॥ 7–22 విశాఖ: రా॥ 1–43
వర్జ్యం: ఉ॥ 5–51 నుంచి 7–38 వరకు

• • • •

1973 జులై 11 బుధవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ ఏకాదశి
ఏకాదశి: ఉ॥ 8–42 అనూరాధ: తె॥ 4–00
వర్జ్యం: ఉ॥ 6–06 నుంచి 7–51 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఎట్టకేలకు చర్చలు

రెండు పక్షాల మధ్య ఏ జటిల సమస్య తలెత్తినా, రెండు పక్షాలు ఇచ్చిపుచ్చుకొనే వైఖరిని అవలంబించాలి. లేకపోతే, సమస్య పరిష్కారం కాదు, ప్రతిష్టంభన తొలగిపోదు.

ఇప్పుడు ఒకపక్షంగా వ్యవహరిస్తున్న ఇండియా, బంగ్లాదేశ్‌లు, రెండవ పక్షమైన పాకిస్తాన్ ఇదే వైఖరిని—ఇచ్చి పుచ్చుకునే వైఖరిని—అవలంబించాయి. దీని ఫలితంగానే త్వరలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అధికారుల స్థాయిలో చర్చలు జరగబోతున్నాయి.

బంగ్లాదేశ్ అవతరణ తర్వాత ఉపఖండంలో పెక్కు పాత సమస్యలు మిగిలిపోగా, కొన్ని కొత్త సమస్యలు ఉత్పన్నమైనాయి. ఈ సమస్యల విషయంలో ఇండియా, బంగ్లాదేశ్‌లు మొదటి నుంచి ఉదార వైఖరితో వ్యవహరిస్తుండగా, అవి నానాటికి జటిలంగా పరిణమించడానికి, ప్రతిష్టంభన ఏర్పడడానికి పాకిస్తాన్ మొండి వైఖరి కారణమైంది.

ఉపఖండంలో కొత్తగా తలఎత్తిన సమస్యలలో ఒకటి బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించవలసి వుండడం ఒకటి కాగా, మిగిలినవి మానవతా సమస్యలు. బంగ్లాదేశ్ విమోచన సందర్భంలో పట్టుబడిన పాక్ యుద్ధ ఖయిదీలు 90 వేల మందికి పైగా ఇండియాలో వున్నారు. అదే సమయంలో పాకిస్తాన్‌లో లక్షలాది బంగ్లాదేశ్ పౌరులు, బంగ్లాదేశ్‌లో "బీహారీ ముస్లిము" లనబడే లక్షలాది పాక్ పౌరులు మిగిలిపోయారు.

ఈ సమస్యలపట్ల పాకిస్తాన్ మొండి వైఖరే ప్రతిష్టంభనకు కారణమైంది. బంగ్లాదేశ్‌ను తన ఇచ్ఛవచ్చినప్పు డెప్పుడో గుర్తిస్తుందట. ముందుగా తమ యుద్ధ ఖయిదీలను విడుదల చేయాలట. పైగా వారిలో ఏ ఒక్కరిపైన యుద్ధ నేరాలకు విచారణ జరగరాదట. అట్టి విచారణ జరిగితే, తాను కూడా బెంగాలీలపై నేరాలు మోపివిచారణ జరుపుతుందట. "బీహారీ ముస్లిము" లనబడే తన పౌరుల బాధ్యత తన కేమీ లేదట.

ఈ ప్రతిష్టంభనను తొలగించడానికే ఇండియా, బంగ్లాదేశ్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశాయి. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఇప్పుడు గుర్తించ నక్కరలేదు. బంగ్లాదేశ్ నుంచి తన పౌరులను తాను తీసుకొనిపోయి, పాకిస్తాన్‌లోని బెంగాలీలను స్వదేశానికి పంపివేస్తేచాలు. యుద్ధ నేరాలకు విచారణ జరపవలసి వున్న 195 మందిని మినహా మిగిలిన పాక్ ఖయిదీలందరిని విడుదల చేయడానికి ఇండియా, బంగ్లాదేశ్‌లు అంగీకరించాయి.

కాని, పాకిస్తాన్ ఈ ఉదార ప్రతిపాదనను అంగీకరించలేదు. ముందుగా ఇండియాతో అధికారుల స్థాయిలో చర్చలు జరగాలని అది పట్టుపట్టింది. దీనితో ప్రతిష్టంభన తిరిగి కొనసాగింది.

ఇటీవల ఉభయ దేశాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగా ఈ పరిస్థితిలో కొంత కదలిక కానరాపడం ఆహ్వానించదగు పరిణామం. బంగ్లాదేశ్‌తో సంప్రతించిన తర్వాత, పాకిస్తాన్‌తో అధికారుల స్థాయి చర్చలకు ఇండియా సమ్మతించింది. కాగా, యుద్ధ ఖయిదీల సమస్యను తప్ప ఏ ఇతర విషయాన్ని చర్చించడానికి అంగీకరించని పాకిస్తాన్ ఇప్పుడు అన్ని విషయాలను గురించి చర్చించడానికి ఒప్పుకున్నది. స్థలం విషయమై, చర్చల రేదీ విషయమై కొన్ని అభిప్రాయ భేదాలు వచ్చాయి. బంగ్లాదేశ్ ప్రతినిధులతో మధ్య మధ్యలో తాను సంప్రతించవలసిన అవసరం వున్నందున చర్చలు తన భూభాగంలో జరగాలని ఇండియా కోరగా, ఇందుకు పాకిస్తాన్ అంగీకరించలేదు. ప్రెసిడెంట్ భుట్టో విదేశ పర్యటనకు ముందే చర్చలు జరగాలని ఇండియా సూచించగా, దీనికి కూడా పాకిస్తాన్ సమ్మతించలేదు. ఇవి స్వల్ప విషయాలైనందున వీటి పై త్వరలోనే ఉభయపక్షాలకు సమాధానం కుదరగలదని ఆశించవచ్చు.

ఏమైనా, చర్చలు జరుగనుండడం ముదావహం. యుద్ధ నేరస్థులపై విచారణ జరిపి తీరగలమని బంగ్లాదేశ్ ఉద్ఘాటిస్తున్నది. దీన్ని పాకిస్తాన్ వ్యతిరేకిస్తున్నది గాని, ఇది కూడా చర్చలకు అడ్డంకి కానక్కరలేదు. మానవతా సమస్యలనుంచి బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యను ఢిల్లీ, ఢాకాలు విడదీసి సంయుక్త ప్రతిపాదననుచేసినట్లే, యుద్ధ నేరస్థుల విచారణ సమస్యను కూడా విడదీసి చర్చలు కొనసాగించవచ్చు. ఇందుకు పాకిస్తాన్ సమ్మతిస్తే ప్రస్తుతానికి ఉపఖండంలో కనీసం మానవతా సమస్యలైనా పరిష్కారం కావడానికి అవకాశం కలుగుతుంది.

నెల్లూరు వద్ద రెండు బస్సులు డీ

18 మందికి గాయాలు

నెల్లూరు, జూలై 9— బందరునుంచి తిరుపతికి వెడుతున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు. కొత్తపాడునుంచి నెల్లూరు వెడుతున్న ప్రయివేటు బస్సు ఇక్కడకు సుమారు 15 మైళ్ళ దూరంలో వున్న మనుబోలు సమీపంలో జాతీయరహదారిపై గురివిందపాడు వంతెనవద్ద విన్న ఉదయం ఢీకొనడంవల్ల 18 మంది ప్రయాణీకులకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

గాయపడినవారిని గూడూరులో వి ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు

రెండు బస్సులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వంతెనవద్ద రోడ్డు రవాణాకు అడ్డంకి ఏర్పడడంతో జాతీయ రహదారిపై వాహనాల రవాణాను ప్రక్కదారికి మళ్ళించారు.

నెల్లూరు జిల్లాలో వారం రోజులలో జరిగిన ఇటువంటి సంఘటనలలో ఇది రెండవది.

23న తరగతుల బహిష్కరణ

తెలంగాణా విద్యార్థులకు విద్యార్థి సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 9—వరతులు లేని సమైక్య రాష్ట్రం, వరతులతో సమైక్య రాష్ట్రం గురించి కొనసాగుతున్న వాదనలకు వ్యతిరేకంగాను, రాష్ట్ర విభజనపట్ల కేంద్ర ప్రభుత్వం ఖరారును తిప్పి అని విరూపించడానికి ఈ నెల 23 వ తేదీన పాఠశాలలు, కళాశాలలను బహిష్కరించాలని తెలంగాణా విద్యార్థి సమాఖ్య తెలంగాణా విద్యార్థులకు నేడు విజ్ఞప్తిచేసింది.

పాన్పూరు సమీపంలో యువకుని హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాన్పూరు, జూలై 9— కత్తిపోట్లు, గాయాలవున్న శ్రీ ఎనురత్నం తీవ్ర గాయాన్ని నేడు ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు.

ఇక్కడకు నాలుగైళ్ళ దూరంలోవున్న ముక్కుకుదుపవద్ద అతనిని అజ్ఞాత వ్యక్తులు గతరాత్రి కత్తితో పొడిచి వంపినట్లు తెలుస్తున్నది. పాన్పూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు సమస్యలు

పరిశీలనకు గవర్నర్ సలహాదారు సరీన్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

పత్తెనపల్లి, జూలై 9— నాగార్జునసాగర్ ఆయకట్టుదార్ల సమస్యలను పరిశీలించి, అధిక సంఖ్యాకులకు లాభదాయకంగా వుండే విధంగా పరిష్కరించడానికి ప్రయత్నించగలమని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నెక్కలగొండ పెద్ద బహిరంగ సభలో హామీ ఇచ్చారు.

ఈ సభకు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆయకట్టుదార్ల సమస్యలు తెలిసినవారితో కూర్చొని వాటిని పరిశీలించగలమని శ్రీ సరీన్ అన్నారు.

అధిక ధరలను గురించి ఆయన ప్రస్తావించి, ప్రదర్శనలు, లాఠీచార్జీలవల్ల ఈ సమస్య పరిష్కారం కాదని అన్నారు. నిత్యావసర వస్తువుల కొరత విషయంలో ప్రజలు భయాందోళనలు విడనాడాలని, ప్రజలు నిజాయితీకోసం, క్రమశిక్షణతోను ప్రభుత్వంతో ఈ సమస్య పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

చేనేత పనివారి సమస్యను ప్రస్తావించి, నూలు మిల్లులకు విద్యుత్శక్తి తగినంత సప్లయికి ప్రభుత్వం అంగీకరించిందని, పంపిణీకి కూడా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

నూలు పంపిణీ క్రమబద్ధం చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని అన్నారు.

పెన్షన్లకు సంబంధించి ఆయన ప్రస్తావించి, ప్రభుత్వం పెన్షన్లను పదులుచేయలేదని, ఈ సమస్యను సానుభూతితో పరిశీలించగలమని హామీ ఇచ్చారు.

బహిరంగ సభలో శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, దరువూరి వీరయ్య, నాగిరెడ్డి, మందపాటి నాగిరెడ్డి, పుతుంబాక వెంకటపతి, నూతలపాటి హనుమంతరావు, వెంకటసుబ్బారావు, ఎన్. వి. రంగారావు, శ్రీమతి జయప్రద ప్రభృతులు ప్రసంగించారు.

నర్సరావుపేట ప్రభుత్వ అతిథి గృహం వద్ద కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు అధిక ధరలకు నిరసనగా ప్రదర్శన జరిపారు. శ్రీ వై. కనకయ్య, శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ ఎస్.వి. రావు శ్రీ సరీన్‌కు వినతి పత్రాలను సమర్పించారు.

శ్రీ సరీన్ పతి పక్షంగా అగ్నిగుండాల రాగి గనులకి వెళ్ళి, అక్కడ పరిస్థితి చూశారు.

గుంపర్తి తాండవద్ద గిరిజన కాలనీగా అభివృద్ధి పరచిన 500 ఎకరాల భూమికి సంబంధించిన పటాలను శ్రీ సరీన్ అక్కడకు అందజేశారు. నాగార్జున జలాలతో ఈ భూములను అభివృద్ధిపరుస్తారు.

సరీన్ నగర్

మాచెర్ల, జూలై 8— ప్రభుత్వం తలపెట్టిన ప్రతి పథకం ప్రజా శ్రేయస్సుకేనని, ఆ పథకాన్ని జయప్రదం చేయాలని నేటి ఉదయం ఇక్కడ సరీన్ నగర్‌కు ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ పేర్కొన్నారు.

హరిజనులకు, దళితవర్గాలకు ప్రత్యేకంగా సహాయం చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం గృహనిర్మాణ పథకాలను చేపట్టిందని ఆయన అన్నారు. నూతనంగా నిర్మించిన కాలనీలో ఇళ్ళను పరిశుభ్రంగా వుంచుకొనాలని ఆయన కోరారు.

10 సంవత్సరాల వ్యవధిలో గృహస్థులు ఇళ్ళ నిర్మాణానికి వ్యయమయిన 1800 రూపాయలు వాయిదాలలో చెల్లించి స్వంతదారులు కావాలని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ కాల్వల ఎడితలను తాము అవగాహన చేసుకున్నామని, నాయకులు వ్యవసాయదారుల కష్టనష్టాలను తెలియజేశారని వాటి పరిస్థితి తక్కువరోజులకు ప్రయత్నించగలమని అన్నారు. ప్రభుత్వానికి ధనలోపం కలదని, అందుచేత అవసరమున్న పథకాలకు ముందుగా వ్యయపరచడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి స్వాగతం చెప్పి సభకు అధ్యక్షత వహించారు.

వలకపూడి పెలక గ్రామస్థులు విప్పు ఇరిగేషన్ ప్రాజెక్టు బిక్కిందాలని అడుపల్లి, శ్రీగిరిపాడు, గంగలగుంట, గొట్టిపాళ్ళ, కలనకుంట, భట్లపాడు గ్రామాలకు చెందిన 50 వేల ఎకరాలు సాగులోకి రాగలవని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సరీన్ పర్యటనలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ మర్రి సుదర్శనం, మాజీ మంత్రులు శ్రీమతి భవనం జయప్రద, శ్రీ దరువూరి వీరయ్య ప్రభృతులు పాల్గొన్నారు

శ్రీమతి పుష్పా సరీన్ మాచర్ల కు చెందిన సరీన్ నగరానికి ప్రారంభోత్సవం చేశారు.

సరీన్ నగర్‌లో 50 ఇళ్ళను 60 వేల వ్యయంతో నిర్మించారు. ఈ కాలనీ నిర్మాణానికి జీవిత బీమా సంస్థ ఋణం ఇచ్చింది. కాలనీలో రోడ్ల నిర్మాణం, మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.

రెంటచింతల

రెంటచింతల సెంట్ జోసెఫ్ బోయిస్ హైస్కూలులో జరిగిన సభలో సరీన్ ప్రసంగిస్తూ ఎది కొట్ల వ్యయంతో హరిజన, దళితవర్గాలవారికి 50 వేల ఇళ్ళు నిర్మించడానికి పథకంచేశారని అన్నారు.

ఎరువుల కొరత దేశంలో అధికమయిందని, ఈ కొరత నివారణకు తగినంతగా విద్యుత్శక్తి అదనంగా కల్పించి ఎరువుల సమస్యను పరిష్కారమార్గం కనుగొనగలమని అన్నారు.

గురజాలవద్ద సరీన్ ఆగి, గ్రామస్థుల వద్ద నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు.

రోడ్డు పొడవునా ప్రతి గ్రామం వద్ద శ్రీ సరీన్‌కు స్వాగతంచెబుతూ బోర్డులు కట్టారు. జనం గుమిగూడిన ప్రతిచోట సరీన్ కారును ఆపి వినతిపత్రాలను అందుకొన్నారు. గ్రామస్థులు సరీన్‌ను చూడగానే జై, జై నినాదాలు చేశారు.

పూరంపూడిలో ఇందిరాగాంధినగర్‌కు ప్రారంభోత్సవం

కారంపూడిలో ఇందిరా గాంధి కాలనీకి నేటి మధ్యాహ్నం 11–30 గంటలకు శ్రీ సరీన్ ప్రారంభోత్సవం చేశారు. ఆ కాలనీ ఎకరం కుంట్లకు కేటాయించబడినది. 30 పనతి గృహాలను 54 వేల వ్యయంతో నిర్మించారు.

కాలనీలో ఏర్పాటుచేసిన విద్యుద్దీపాలను శ్రీమతి పుష్పా సరీన్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలో పెద్దపెట్టున వెలకొల్పి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన జాతీయం చేయబడిన బ్యాంకుద్వారా అధిక సహాయం చేయాలనుకుంటున్నదని అన్నారు.

రాళ్ళను వివిధ రకాలుగా రూపొందించేందుకుగాను పరిశ్రమలు నెలకొల్పగలమని హామీ ఇచ్చారు.

అగ్నిగుండాల గనులకు విద్యుత్ సరఫరాకు హామీ

విజయవాడ, జూలై 8— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్నిగుండాల రాగి గనులకు విద్యుత్ సరఫరాకు హామీ ఇచ్చింది. ఇటీవల పరిపాలన అధికారి ప్రాముఖ్య మిస్తుందని శ్రీ సరీన్ ఇక్కడ విలేకరులతో చెప్పారు.

ముఖ్యమైన రాగి గనులకు నీడు విద్యుత్శక్తి విరాటంకంగా అందేటట్టు చూడగలమని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ కుడికాల్వ పైపులు పేడి సమస్యనేకాక, అగ్నిగుండాల పొల్లపల్లి సమస్యలనుకూడా తీరుస్తుంది కనుక దాని పని శీఘ్రగతిన పూర్తిచేయాలమని ఆయన చెప్పారు. కాలవ త్రవ్వకం ఇంతవరకు 85 కిలో మీటర్ల వరకు పూర్తి అయిందని. ఇంకా 16 కిలోమీటర్లు త్రవ్వినట్లయితే, అగ్నిగుండాల గనులకు నీరు అందగలదని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకోసం గత 17 సంవత్సరాలలో 181 కోట్ల వ్యయం చేసినప్పటికి, ఇప్పటికి పూర్తికానందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

హైదరాబాద్ సాయం కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 9— హైదరాబాద్ నైట్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఉర్దూ, హిందీ, కామర్స్ మేథమాటిక్స్ శాఖలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఈ తరగతులను ప్రారంభించడానికి ఏర్పాటు జరుగుతున్నాయని, తరువాత దరఖాస్తులను కోరగలమని ఆయన చెప్పినట్లు తెలంగాణా విద్యార్థుల ప్రవేట్ ఎక్షిక ప్రకటనను బట్టి తెలుస్తున్నది. ప్రవేట్ ప్రతినిధివర్గం తనను కలుసుకున్న సమయంలో ఆయన ఈ విషయాలు చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రవేట్ చెయిర్మన్ శ్రీ అలీ రజా వైస్ ఛాన్సలర్‌కు కృతజ్ఞత తెలిపారు. తెలంగాణాలో ఉర్దూ మాట్లాడే ప్రజలు, ఈ నిర్ణయం పట్ల హర్షం ప్రకటించగలరని ఆయన అన్నారు.

మహిళా కళాశాలలో కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించగలిగితన్న ఆకాంక్షను ఆయన వెల్లడించారు.

మాచెర్లవద్ద వదెరలకై నిర్మించిన సరీన్ నగర్‌ను శ్రీమతి పుష్పసరీన్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

గుంటూరుజిల్లా కారెంపూడిలో ఇందిరానగర్ హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తున్న గవర్నరు సలహాదారు శ్రీ సరీన్

ధరల పెరుగుదలను అరికట్టడానికి చర్యలు

శ్రీ సరీన్‌కు కర్నూలుజిల్లా లెజిస్లేటర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జూలై 9— ఆహారధాన్యాల ధరలు పెరుగుదలను అరికట్టడానికి, న్యాయమైన ధరలకు మరిన్ని చౌకడిపోల ద్వారా తగినంతగా ఆహారధాన్యాలను సప్లయిచేయడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు శ్రీ పి. రామిరెడ్డి, శ్రీ ఎం. రేవన్న, శాసనమండలి సభ్యుడు శ్రీ కె.ఇ. మాదన్న మొన్న గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. సరీన్‌ను కోరారు.

కాగితం ఉలుపు, పంచదార మిల్లులు వంటి పరిశ్రమలను ప్రత్యేకించి సంధ్యాలవ్వ ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

తోలాపురం — కర్నూలును కలుపుతూ హంద్రీనదిపై వరదలను తట్టుకునే వంతెనను నిర్మించాలని వారు సూచించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కోదండరామిరెడ్డి శ్రీ సరీన్‌కు సమర్పించిన ఒక మెమొరాండంలో తుంగభద్రనదిగువ కాలువ చివరవున్న కర్నూలు తాలూకాలో వి ప్రజలు ప్రతి సంవత్సరం తరుచుగా కాల్వ కట్టలకు గండు పడడంవల్ల దెబ్బతింటున్నారని తెలియజేశారు.

గండిలు పడకుండా అరికట్టడానికి రెండు రిజర్వాయర్లు నిర్మించాలని ఆయన కోరారు.

కరవు నివారణ కార్యక్రమాలను పూర్తిచేయాలని, అందువల్ల దేశాభివృద్ధికి తోడ్పడుతుందని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు. గుంటూరిన్నె ప్రాజెక్టు త్వరలో పూర్తిచేయబడుతుంది. ప్రస్తుతం తాలూకాలో సుమారు 25 వేల ఎకరాలు సాగు క్రిందికి వస్తుందని తెలియజేశారు. అలస్యం జరగడంవల్ల ప్రాజెక్టు వ్యయం అంచనాలు పెరిగే ప్రమాదం వుందని ఆయన ఆ పనిలో పత్రంలో తెలియజేశారు

సుందరయ్యపై రిజర్వాయిరు

మాజీ మంత్రి శ్రీ మదూరు సుబ్బారెడ్డి వరదరాజస్వామి ప్రాజెక్టును ప్రారంభించాలని శ్రీ సరీన్ కోరారు. నందికొట్కూరు తాలూకాలోని సుందరయ్యపై రిజర్వాయిరు నిర్మించాలని కూడా ఆయన కోరారు. ఇందువల్ల కరువు ప్రాంతాన్ని నివారించినట్లవుతుందని ఆయన అన్నారు. శిస్తు రెమిషన్ ఇవ్వాలని, ఋణాలు, శిస్తు బకాయిలు సమర్థ వాయిదా వేయాలని వారు ఆ పత్రంలో కోరారు. తాలూకాలోని ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. గొల్లపల్లి బావులు త్రవ్వడానికి, ప్రస్తుతం వున్న బావులను లోతు చేయడానికి రెండు రిగ్గులను కేటాయించాలని కూడా వారు కోరారు.

ఆలూరు తాలూకాలోని 38 గ్రామాలకు ఏర్పాటుచేసిన సమగ్రమంచినీటి సప్లయి పథకంలో బావులు పోనూరు, పుట్టకాయిలు మూడు గ్రామాలకు చేర్చారని, కాని, ఆ గ్రామాలను తరువాత ఆ పథకం నుంచి తొలగించారని తెలియజేసి, ఆ రెండు గ్రామాలకు కూడా మంచినీటి సప్లయి చేయడానికి నీటిలభ్యతలు వారు విజ్ఞప్తి చేశారు.

పత్తికొండ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, పేద వివాహ కార్యక్రమాలకు ఈశ్వర కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఆహార, వాణిజ్యాలను క్రింద ఉత్పత్తి దారులకి, వినియోగదారులకి ఇబ్బంది ఏ విధంగాను ఉపయోగకరాదని ఆయన అన్నారు.

నేరణ దరకు, చౌకడిపోలో అమ్మే దరలకు వ్యత్యాసాన్ని వ్యత్యాసం పైదృష్టి జరిపించి, ఆ వ్యత్యాసాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అప్పుడే సామాన్యుని ప్రయోజనం కోసం ఏర్పాటుచేసిన చౌకడిపోల లక్ష్యం నెరవేరుతుందన్నారు.

అంగనవాడి సమితి అధ్యక్షుడు శ్రీ కె. పుల్లిలేటి రెడ్డి అంగనవాడి ప్రాంతంలో వి ఇరిగేషన్, మంచినీటి బావులను పునరుద్ధరించాలని కోరారు.

"చట్టబద్ధ రేషనింగ్ అమలు జరపాలి"

గ్రామాలలో చట్టబద్ధ రేషనింగ్‌ను అమలుజరపాలని శ్రీ బి. ఆర్. బుద్ధకవి, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ గోపాల్ కోరారు.

పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి. ఎస్. రామలింగయ్య శ్రీ సరీన్‌కు సమర్పించిన వినతిపత్రంలో మంచినీటి సప్లయి పథకాన్ని చేపట్టాలని, అగ్నిప్రమాదాలవల్ల నిర్వాసితులయిన బండిమెట్ల ప్రాంతంలోని 110 పేద కుటుంబాలకు మురికివాడల నిర్మూలన పథకం క్రింద ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు. కర్నూలు పట్టణానికి రాయలసీమ పథకాన్ని మంజూరుచేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు

ఎన్. జి. ఓ.ల తరపున ప్రెస్ కార్మికుల తరపున శ్రీ బి. రాజశేఖర్, శ్రీ విశ్వనాథం, శ్రీ గోవిందప్ప, శ్రీ కె తిరుపతయ్య, ఇతరులు కూడా శ్రీ సరీన్‌కుమెమొరాండాలు సమర్పించారు.

పట్టణ పూర్వపు వారి పంపు అధ్యక్షుడు శ్రీ చురన్‌లాల్, ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ పి.ఎస్. కృష్ణమూర్తి, ఇతరులు కూడా శ్రీ సరీన్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

వృత్తి శిక్షణా కేంద్రంలోని బాలికలకు స్టైపండును 30 నుంచి 60 రూపాయలకు పెంచాలని, ప్రస్తుత కేంద్రాన్ని మంచి భవనంలోకి మార్చాలని శ్రీ ఆర్. సుబ్బయ్య కోరారు.

ఆకోవి తాలూకా ఎం.జి.పి.ఎం పంపు నాయకులు శ్రీ కిట్టప్ప, శ్రీ హిందుబాషా, తదితరులు కలసి మరొక ఒక మెమొరాండం శ్రీ సరీన్‌కు సమర్పించారు.

గిరిజనులకు ఆరు కళాశాల

గిద్దలూరువద్ద ఆర్ట్స్ కళాశాల ప్రారంభించడానికి అవకాశాలను పరిశీలించడానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కమిషన్ సభ్యులు శ్రీ రామకృష్ణ, శ్రీ రామకృష్ణ, డాక్టర్ డి. భాస్కరరెడ్డి, శ్రీ సుబ్బరామయ్య, శ్రీ కర్నూ మొన్న గిద్దలూరు సందర్శించారు.

వారిపెంట అసెంబ్లీ స్పీకర్ శ్రీ విజిత రంగారెడ్డి కూడా వున్నారు.

పెదపల్లి తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి

కేంద్రంచే 55 లక్షలు మంజూరు

హైదరాబాద్, జూలై 9— కరీంనగర్ జిల్లా పెదపల్లి తాలూకాలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం 55.52 లక్షలు మంజూరు చేసింది

మూడేళ్ళ కార్యక్రమంలో మొదటి వాయిదాగా వారం రోజులలో కేంద్రం రాష్ట్ర విద్యుత్శక్తి బోర్డుకు 24.14 లక్షలు ఇస్తుందని కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ శ్రీ ఈశ్వర్ నేడొక పత్రికా ప్రకటనలో ఎత్తిచూపారు.

ఈ పథకంవల్ల 52 గ్రామాలకు విద్యుత్శక్తి సప్లయి జరుగుతుంది. 65 పంపుసెట్లకు ఉపాధి పాకర్యాలు లభిస్తాయని ఆయన చెప్పారు.

ఖమ్మంలో యువతి హత్యకేసు

రాష్ట్ర నేర పరిశోధక శాఖ అధికారులచే దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, జూలై 9— రాష్ట్ర నేరపరిశోధక శాఖ అధికారుల బృందం ఇటీవల ఖమ్మం వచ్చింది.

గత నెలలో స్థానిక లాడ్జిలో అనుమానాస్పద పరిస్థితిలో ఓబయి అనే యువతి చనిపోయిన కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

పాకిస్తాన్ లేఖకు నేడే ఇండియా జవాబు

ఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి చెల్లడి

న్యూఢిల్లీ, జూలై 9— అధికారుల స్థాయి చర్చలకు సంబంధించి, లేదీ నిర్ణయం విషయమై ఇండియా పాకిస్తాన్‌కు రెండు లేఖలు పంపవచ్చునని తెలుస్తున్నది.

జూలై 23 వ తేదీని సూచిస్తూ పాకిస్తాన్ పంపిన లేఖకు సమాధానం ప్రధాన ప్రత్యేకమంత్రి హక్సర్ కలకత్తాలోని రెండు వర్గాల తరఫున ఇస్లామాబాద్ విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

చర్చలు ఇక్కడ జరగాలని ఇండియా పట్టుబట్టకపోయినప్పటికి, న్యూఢిల్లీలో చర్చలు పాకిస్తాన్ అంగీకరించగలదన్న ఆశాభావంతో వున్నారు.

హరచంద్ కమిటీ నివేదిక అమలుపై ఇంజంక్షన్ ఉత్తర్వు

పంజాబ్, హరియానా హైకోర్టులో

చండీగఢ్, జూలై 9— శరణార్థుల పునరావాసం ఆక్రమణ తొలగింపులకు సంబంధించి హరచంద్ సింగ్ కమిటీ నివేదిక పై చర్యలను నిలిపివేయాలని అడిగిన పంజాబ్ హరియానా హైకోర్టు శాశ్వతక ఇంజంక్షన్ ఉత్తర్వు చేసింది.

నివేదికకు వ్యతిరేకంగా వచ్చిన పిటిషన్లను విచారణ జరగనున్న జూలై 19వ తేదీ లోపల పరిష్కరించాలని కోర్టు సూచించింది.

పంజాబ్ అధిక శాఖ అంబేద్కర్ ఫెడరేషన్ శ్రీ సంతోష్ సింగ్, మరి నలుగురు దాఖలుచేసిన రిట్ పిటిషన్లపై న్యాయమూర్తి శ్రీ ఠాకూర్ ఈ ఉత్తర్వు ఇచ్చారు.

జనవాక్యం

'నాగార్జున ఇంజనీరింగు కళాశాలను విజయపురికి తరలించాలి'

కోస్తా జిల్లాలు [illegible] పథకం పరంపై సుమారు పదిలక్షల [illegible] పెట్టి కి వచ్చింది. [illegible] సంవత్సరాలు [illegible] క్రింద నాటించాము. [illegible] ఆహార కొరతను కొంతమేరకు [illegible]

అక్కడనే [illegible] నాగార్జున ఇంజనీరింగు కళాశాల స్థాపించాలని [illegible] చేస్తున్నాము.

అవిభక్త ఇంజనీరింగు కళాశాలను కొన్ని పరిస్థితులలో [illegible] మొదటగా హైదరాబాదులో స్థాపించాడు. కొన్నిసంవత్సరాలుగా కళాశాలప్రవేశాలు జరుగుతున్నాయి.

విజయవాడలో సాంకేతిక కళాశాల స్థాపనకు సుంచి అవసరాలు [illegible] కావలసిన భవనాలు. స్థలం కలవు.

వెంటనే పాలిటెక్నిక్ కళాశాలను హైదరాబాదు నుంచి విజయపురికి తరలించి విజయపురిలో ప్రారంభించాలి.

డి. దాపయ్య,
సివిల్ ఇంజనీరు, గుంటూరు–1.

రాశిఫలం

10-7-1973 మంగళవారం

శ్రీ ప్రమాదీచ ఆషాఢ శుద్ధ ఏకాదశి మంగళవారం, విశాఖ నక్షత్రం మిథునం పెద్దదాకికి, కొదమసింగి పెద్దదాకికి సంపిరోజు.

మేషం: కొంతలాభం. మనసు ఉత్సాహం. ఏ పనిలో చేసినా ఆలస్యమెక్కువ. అదాయం తృప్తిగా ఉంటుంది. మిత్రులు వచ్చ

కొల్లేరు ప్రాంతం ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం

ఏలూరు, జులై 8— భూములు లేని పేదవారికి పట్టాలతో భూములను పంచేందుకు ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లా సరిహద్దులోని కొల్లేరు సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూములన్నీ స్వీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు నిశ్చయమైనట్టు తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమి 50 వేల ఎకరాలున్నట్టు అంచనా. ప్రస్తుతం ఈ భూమి లీజుకు ఇవ్వబడి వున్నందున దరఖాస్తులపై నిషేధం వున్నది.

ఇప్పటి ప్రభుత్వ చర్యవల్ల ఈ ప్రాంతంలోని భూములు లేని వ్యవసాయ కూలీల సమస్య పరిష్కరించబడుతుందని పార్లమెంటు సభ్యులు శ్రీ కె. సూర్యనారాయణమూర్తి వ్రకటించారు.

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం ప్రభుత్వ భూములను, భూములులేని పేదవారికి ఇవ్వాలన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దృక్పథానికి దారితీయగలదని ఆయన పేర్కొన్నారు.

వచ్చే అక్టోబరు నుంచి సర్వే జరిపి, పట్టాలు ఇవ్వడానికి జిల్లా కలెక్టరు ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.

విజయవాడలో ఆంధ్ర ఫిరించేంబరు ఆధ్వర్యాన శ్రీమతి అంజలీదేవికి, శ్రీ ఆదినారాయణరావుకు సన్మానం జరిగినప్పుడు వారికి లక్ష్మీఫిల్మ్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ బి. శివరామకృష్ణయ్య, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు మెమెంటో అందజేస్తున్న దృశ్యం

"మంత్రివర్గంలో బేషరతుగా చేరడానికి అంగీకరించలేదు"

బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే వివరణ

పాట్నా, జులై 8— తాను మంత్రివర్గంలో చేరడానికి సంబంధించిన అన్ని అంశాలు కొత్త ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రతో చెప్పానని చెప్పినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే ఖండించారు.

ప్రధానికి మాటఇచ్చినందువల్ల తాను మంత్రివర్గంలో చేరుతానని. అయితే తాను ఒక్కడుగా మంత్రివర్గంలో చేరతానని జగన్నాథ్‌కు స్పష్టం చేసినట్టు ఆయన వివరించారు.

జగన్నాథ్ మంత్రివర్గంలో బేషరతుగా చేరడానికి తాను సిద్ధంగావున్నట్టు వచ్చిన వార్త కూడా ఆయన ఖండించారు.

ఢిల్లీలో బీహార్ కాంగ్రెస్ అసంతృప్తి వర్గీయుల చర్చలు

న్యూఢిల్లీ, జులై 8— బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలో అసంతృప్తి వర్గానికి చెందిన ఏడుగురు సభ్యులు నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితుడు కలుసుకుని చర్చలు జరిపారు.

కొత్త మంత్రివర్గంలో తమ వర్గానికి సంఖ్యానుబట్టి ప్రాతినిధ్యం కల్పించాలని వీరు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ రూపొందించిన మంత్రివర్గంలో తమ వర్గానికి ఒకరిద్దరి కంటె స్థానం లభించనందుకు వీరు అసంతృప్తి వ్యక్తంచేశారు.

నేటి నుంచి విద్యుత్ కోతమరింత సడలింపు

విజయవాడ, జులై 8— ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కోతను ఈ నెల 9వ తేదీ నుంచి మరింత సడలించనున్నట్టు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

గుంటూరు జిల్లాలో రెండు రోజుల పర్యటన జరుపుతున్న శ్రీ సరీన్ ఒరిస్సాలోని బరిమిల జల విద్యుత్ కేంద్రంనుంచి త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని భావిస్తున్నట్టు చెప్పారు.

23, 26 తేదీల మధ్య భారత్, పాకిస్తాన్ చర్చలు

శ్రీ హక్సార్ వెల్లడి

ఢాకా, జులై 8— భారత, పాకిస్తాన్ చర్చలు ఈ నెల 23, 25 తేదీల మధ్య జరగవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సార్ సూచించినట్టు బి. ఎస్. ఎస్. వార్తా సంస్థ వల్ల తెలిసింది.

షేక్ ముజిబుర్ రహమాన్ విదేశ పర్యటనకు వెళ్ళడంవల్ల ఆయనతో సంప్రతింపులకు అవకాశం వుండదు కనుక పాకిస్తాన్ సూచించిన 28 వ తేదీ ఇండియాకు అనుకూలం కాదని ఆయన చెప్పారు.

ఢిల్లీలో అమెరికా పర్యటననుంచి 23వ తేదీ ప్రాంతాలు తిరిగి వస్తారని, రహమాన్ 27వ తేదీ పర్యటనకు వెళతారని, అందువల్ల ఈ మధ్య కాలం తగినదని ఆయన అన్నారు.

"యుద్ధఖైదీల విచారణ జరిపి తీరుతాము"

డాక్టర్ కమాల్ హుస్సేన్ పునరుద్ఘాటన

కలకత్తా, జులై 8— పాకిస్తాన్ యుద్ధఖైదీలవిచారణకు తమప్రభుత్వం దృఢసంకల్పంతో వున్నదని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ చెప్పారు.

ఈ విషయంలో రాజీ ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు.

ఢాకానుంచి జకార్తా వెడుతున్న డాక్టర్ హుస్సేన్ డిమిడమ్ విమానాశ్రయంవద్ద విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ యుద్ధఖైదీల విచారణ ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు

శ్రీమతి గాంధి ప్రత్యేక దూతతో తన చర్చలు ప్రమోజనకరమైనవని ఆయన అన్నారు.

వర్గీకృత ప్రకటన

అమ్మకం

అస్తి అమ్మకం— తణుకు

145 సెంట్లు భూమి, 3 బిల్డింగ్స్, కొబ్బరి తోటతో సహా అమ్మబడును. ప. గోదావరి జిల్లా, తణుకు రైల్వేస్టేషన్‌ల సమీపంలో, మెయిన్‌రోడ్డు, కాలువకు దగ్గరగావుంది. అన్ని సదుపాయములు కలవు శివకామి సుగర్ ఫ్యాక్టరీకి అనుకొనివున్నది. క్రింద్రివాళ్ళు సంప్రదించండి. ఫోను నెం 80435

6 P.M. నుండి 7-00 A.M.

కుమార్, 1737, మాగడికాడ్డురోడు, బెంగుళూరు-40.

సౌత్ ఈస్టర్న్ రైల్వే

టెండర్లు

బుక్‌స్టాల్ కంట్రాక్టులు

శ్రీకాకుళం రోడ్, భద్రగా మరియు నైనపూర్ రైల్వే స్టేషన్లలో 5 సంవత్సరములకు మొత్తం టర్నోవర్ పై 2½/ లైసెన్సు ఫీజు, గ్రౌండ్ రెంటు, మున్సిపల్ టాక్స్ వగైరాలు చెల్లింపుతో 5 సంవత్సరముల పాటు ఒక్కొక్క బుక్‌స్టాల్ నడుపుటకు ముఖ్యంగా ఆ రంగంలో అనుభవము కలిగిన వ్యక్తులు/ సంస్థలు నుంచి కడివిడిగా దరఖాస్తులు కోరబడుచున్నవి. టెండరు ఫారము తర్వాత అభ్యర్థులకు, స్టాల్ ఒకింటికి రు. 250/- లు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలయును.

వివరములతో కూడిన సమాచారము మరియు స్టాండర్డ్ దరఖాస్తు ఫారము కొరకు దరఖాస్తు చేసి, దిగువ సంతకము దాడుని ఆఫీసునుంచి పొందవచ్చును నీరాచేసిన తన్నడలో దరఖాస్తువుంది. దిగువ సంతకము దాడునికి అడ్రెస్సువాసి కవరుపై "వర్గ బుక్‌స్టాల్ కొరకుదరఖాస్తు" అనివ్రాసి రిజిస్టర్డు పోస్టు ఎక్నాలెజ్‌మెంటు డ్యూటీ ద్వారా 11, "గ్రాండ్ ట్రంక్ రోడ్, కలకత్తా 700043లో వున్నదిగువ సంతకముదాడుని అడిసునకు 18.8.1973 తేదీనాటికి అందునట్లు పంపవలయును.

ఏకారణము చూపకుండా ఏదీ నాలేదా అన్ని దరఖాస్తులు తిరస్కరించు అధికారము రైల్వే అడ్మినిస్ట్రేషన్ రిజర్వు చేసుకొనివున్నది. మరియు వారి నిర్ణయమే తుది నిర్ణయమై యున్నది.

చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు

శ్రీకాశవాణి

బుధవారం, జులై 11

విజయవాడ

ఉ॥ 7.15 పి.ఎం. మునిరామయ్యదోలు, మా॥ 12.05 కోటిపల్లి ప్రకాశరావు. 1.20 చిత్రసంగీతం 2.10 శ్రోతలు కోరిన పాటలు. సా॥ 3.30 తెలుగు కె వంగీత నాటక ప్రసంగం: ఎం.ఎస్. ప్రేమలాదేవి. 7.15 సాధారణ అధిక దిగువడి రకాలు: ప్రసంగం, 8.00 ప్రాంతీయతత్వం అభ్యుదయాన్ని అరికట్టకుండా: చర్చ: నిర్వహణ: కె. కేశవరావు. 9.15 బాసా కృష్ణమూర్తి వీణ. వంకాయల నరసింహం మృదంగం.

హైదరాబాద్—ఏ

మా॥ 11.45 మేడమ్ క్యూరీ: రూపకం. రచన: టి. మణి. 12.05 మందా వసుమ. 1.10 చిత్రసీమ. 1.30 కరగిపోయిన కలలు: భావిక. సా॥ 7.15 ఎరిక్రోధివా రింగింలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎం.ఆర్.పైగారితో ఎరిక్రయం. 8.30 లలిత సంగీతం: ఎం. అన్నపూర్ణ. 8.45 మధుర స్మృతులు: సి. ఎస్. ఆర్. ఆంజనేయులు; సమర్పణ: వి. సత్యనారాయణ.

హైదరాబాద్—బి

మా॥ 1.45 ఆరీ అశ్వరీభావ: పరోడి. 2.00 హసన్ మహమ్మద్: కాష్ఠారంగ్. 2.50 భావ్‌సాహెబ్ అబ్దుల్ కరీం ఖాన్.

మద్రాసు—బి

ఉ॥ 7.15 పాశ్చాత్య సంగీతం. 7.45 రవీంద్ర సంగీత్. సా॥ 6.30 కళాసం విస్తుపోయింది: నాటకరచన ఎం ఎస్ ఎస్. సుందరం. 8.15 సిక్కిల్ సిల కుడుమణి వేణువు 9.15 ప్పాటలైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

"పార్వతీపురం కేసులో అభియోగాలు నిరాధారం"

విచారణలో డిఫెన్స్ న్యాయవాది స్పష్టీకరణ

విశాఖపట్టణం, జులై 9— ఆరోపణలను దురుద్దేశపూర్వకంగా ప్రాసిక్యూషన్ పూర్తిగా ఖండించింది. అందువల్ల అందరినీ విడుదల చేయవలెనని పార్వతీపురం నక్సలైట్ కుట్ర కేసులో ముద్దాయి అయిన న్యాయవాది శ్రీ భువన్ మోహన్ పట్నాయక్ ప్రత్యేక న్యాయస్థానంలో విన్నవించారు.

కుట్ర జరగలేదని, అభియోగ పత్రాలలో పేర్కొన్న కార్యకలాపాలేవీ నేరం కావని విరూపించడానికి సుప్రీం కోర్టు, హైకోర్టుల తీర్పులను ఆయన ఉదహరించారు.

మూడు రోజులపాటు చేసిన డిఫెన్స్ వాదనలను విన్న ముగిస్తూ పార్టీలో సభ్యులైన ముద్దాయిలు పరిధి జరిపి, ఓరిగింపులో పాల్గొని పార్టీలో పెక్కు పదవులలో వున్నప్పుడు వారు నేరాలు చేసినట్టైతే అవుతుందని ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు నిర్ణయించినట్టుగా కుట్రను విరూపించడానికి రహస్యపు సమావేశాలు జరిపినట్టు ప్రాసిక్యూషన్ అవసరమని అలాంటి రహస్య సమావేశాలు జరిపినట్టు ప్రాసిక్యూషన్ ఖండించిందని అంటూ దాహోదంగా జరిగిన సమావేశాల వివరాలను ఆయన తెలియజేశారు.

కుట్ర సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ఆయన ఖండించారు. అసలు అటువంటి సమావేశాలు జరుగలేదని. జరిగినట్టు ప్రాసిక్యూషన్ కథలల్లి నదాన్ని శ్రీ భువన్ మోహన్ పట్నాయక్ ఆరోపించారు.

వివిధ కుట్రకేసులలో ఒకే సమావేశానికి వేర్వేరు తేదీలు ఇవ్వడాన్నిబట్టి ఇవి విరూపణ అవుతున్నవని. వ్యక్తిగతమైన కార్య కలాపాల గురించి ప్రాసిక్యూషన్ ఆరోపణలు చేసినా కుట్ర ఆరోపణలకు, కార్యకలాపాలకు, పొంతన కుదరడంలేదని ఆయన సమర్థించారు.

1970 మేలో కుట్రకేసుకు, ప్రస్తుత కేసుకు పోలికలు తెచ్చారు. రెండింటిలో బనాయించడం అభివృద్ధి విరోధకులైన అధికారవర్గం సహజ లక్షణమని శ్రీ పట్నాయక్ ఆరోపించారు.

ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నించినట్టు ఆరోపించారు గాని ఒక్క పోలీసునుగాని హత్యచేసినట్టు ఆరోపించకపోవడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

నక్సలైట్స్ కుట్ర చేశారనడానికి ఆధారంగా భూస్వాములను వంపివేసినట్టు పెట్టి ఉదంతాలను ప్రాసిక్యూషన్ ఉదహరించడమే ప్రభుత్వం భూస్వాములు, బూర్జువాల ప్రభుత్వమన్న ఆరోపణను విరూపిస్తున్నదని కూడా ఆయన విమర్శించారు.

ముద్దాయి అయిన ఒక వైద్య విద్యార్థి తరపున శ్రీ ఆర్. విశ్వనాథశాస్త్రి వాదిస్తూ కళాశాలపట్టణంలో జరిగిన సమావేశానికి ముద్దాయి "అనెస్థిషిస్టుగా" వ్యవహరించినట్టు చెప్పబడిన రోజున గుంటూరు గవర్నమెంటు ఆసుపత్రిలో వున్నాడని. దీనిని ఆసుపత్రి సూపరింటెండెంట్ ధ్రువపర్చారని అన్నారు.

సి. పి. ఐ. తో సంబంధం కలదంటూ ప్రకటించిన ముద్దాయిల తరపున శ్రీ పి. ఎల్. నాయుడు వాదిస్తూ నక్సలైట్స్ త్యాగాలు, వీరోచిత కృత్యాలను తమ్యొక్క పార్టీ శ్లాఘిస్తున్నదని, అయితే వారి రాజకీయ అంచనాలతో భేదిస్తున్నదని అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం అడపోలీసులను నియమించే విషయమై అభిప్రాయాలను తెలుపవలసిందిగా పోలీసు, హోం శాఖలను కోరినట్టు రాష్ట్ర

"అరోపణలకు గురి అయినవారి వాదన సయితం వినాలి"

హర్‌చంద్ కమిటి నివేదికపై శ్రీ స్వర్ణ సింగ్ వ్యాఖ్య

చండీగఢ్, జులై 8— కాంగ్రెసీకుల భూముల ఆక్రమణపై హరిచంద్ సింగ్ కమిటి నివేదికలో పేర్కొనబడిన వ్యక్తిగత కేసులలో ఆరోపణలు చేయబడిన వ్యక్తికి తన వాదనను వివరించే అవకాశం కల్పించాలని విద్యాశాఖ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌తోను ఇతరులతోను పేర్వేరుగా చర్చలు జరిపిన తరువాత విలేకరులతో మాట్లాడుతూ కమిటీలో వివిధ పార్టీలకు సభ్యత్వం కల్పించినట్టుగానే నివేదికవల్ల ఎన్నదగిన సమస్యల పరిష్కారం కూడా సరైన పద్ధతులలో జరగాలని ఆయన సూచించారు.

దోషులైనవారు ఎవరు తప్పించుకోనడానికి వీలులేదని, అదే విధంగా ఎవరినీ కూడా వారి వాదన వినకుండానే దోషులుగా నిర్ణయించరాదని ఆయన అన్నారు.

గుడివాడ మున్సిపాలిటీ

రీ టెండరు నోటీసు

1973-74 సంవత్సరానికి స్టేషనరీ మరియు టైపు రైటింగు సామానులు విస్తృతం ఏలు వేసిన రెండు మున్సిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని, వారిచేత అధికారము పొందినవారిచేగాని తి 20.7.73 తేదీ వారంలోలోపు గం. 4 ల వరకు తీసుకొనబడును. పదవ టెండర్లు అప్పటికి హాజరయిన టెండరుదారుల సమక్షమున అదేరోజు సాయంకాలము గం. 5 లకు తెరువబడును. టెండరు వివరములు. షరతులు టెండరు షెడ్యూల్సు ఆఫీసు పనిచేయు వేళలందు మున్సిపల్ ఆఫీసులో ఫీజు చెల్లించి పొందవచ్చును.

వివరములు

	టెండరు షెడ్యూలు	దరావత్తు
1. స్టేషనరీ మరియు టైపు రైటింగు సామానులు	ఫీజు రూ. 5/-లు (అయిదు)	విమి రి. 600/-

(సం) పి. నాగేశ్వరరావు బి. ఎ. ఎల్ ఎల్.బి.,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

విభిన్న పాత్రలలో శ్రీమతి అంజలీదేవి నటనా ప్రతిభ

విజయవాడ సన్మానసభలో శ్రీ అక్కినేని ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ జులై 8— ప్రముఖ సినీనటి శ్రీమతి అంజలీదేవి తలన చిత్ర జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేడిక్కడ ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి ఆధ్వర్యంలో ఫిలిం ఛేంబర్ భవనంలో, శ్రీమతి అంజలీదేవి, శ్రీ ఆదినారాయణరావులకు ఘన సన్మానం జరిగింది.

సభాప్రారంభానికి ముందు మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ధారా సత్యనారాయణ, శ్రీయుతులు వి. మధుసూదనరావు, నాగేశ్వరరావు, ఆదినారాయణరావు, అంజలీదేవి, కాంచనలను పుష్పమాలాలంకృతులను చేశారు.

లక్ష్మీ ఫిల్మ్స్ తరపున శ్రీ శివరామకృష్ణయ్య, అన్నపూర్ణా ఫిల్మ్స్ తరపున శ్రీ కృష్ణప్రసాద్, అపూర్వ థియేటర్ తరపున శ్రీ కె. వెంకటేశ్వరరావు, విజయాటాకీస్ తరపున శ్రీ రామబ్రహ్మం, లక్ష్మీ అప్పర్టియిజర్స్ తరపున శ్రీ లక్ష్మణరావులు కూడా పూలమాలలు వేశారు.

సభకు శ్రీ అక్కినేని అధ్యక్షత వహించారు.

శ్రీ బి. శివరామకృష్ణయ్య శ్రీ ఆదినారాయణరావు దంపతులకు బంగారు మెమెంటో, శ్రీ నాగేశ్వరరావుకు నూతన వస్త్రాలిచ్చి సత్కరించారు.

లక్ష్మీ ఫిల్మ్స్ మేనేజరు శ్రీ సీతారామయ్య ఫిలిం ఛేంబరు తరపున శ్రీ నాగేశ్వరరావుకు, శ్రీ ఆదినారాయణరావుకు, శ్రీమతి అంజలీదేవికి సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, తడవన 25 ఏళ్ళలో గొల్లభామ చిత్రం మొదలు భక్తకుతకారామవరకు శ్రీమతి అంజలీదేవి విభిన్నమైన పాత్రలలో దిగ్విజయంగా నటించారని అన్నారు.

పాత్ర స్వభావాన్నిబట్టి నటించే ప్రతి కళాకారుడు విజయంపొంది తీరుతారని, శ్రీమతి అంజలీదేవి పాత్రోచితంగా నటించబట్టే ఆమె 25 సంవత్సరాలుగా ఉన్నత స్థాయిలో వుండగలిగారని ఆయన అన్నారు.

"ఆమె నటజీవితంలో కొన్ని చిత్రాలు దెబ్బతిన్నాయి. మరికొన్ని విజయవంతంగా నడిచాయి. అయితే, దెబ్బతిన్న చిత్రాలలో కూడా ఆమె అద్వితీయంగా నటించిన చిత్రాలున్నాయి" అని శ్రీ అక్కినేని అన్నారు.

ఈ సందర్భంగా ఆనార్కలి, తరణదాసి, పరదేశి, ఇలవేల్పు వంటి చిత్రాలలో ఆమె నటనా వైదుష్యాన్ని ఆయన పేర్కొన్నారు

నటిగాని, నటుడుగాని ఎన్ని చిత్రాలలో నటించారన్న సంఖ్య ముఖ్యంకాదని, ఎంతబాగా నటించారన్నది ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ ఆదినారాయణరావును గురించి శ్రీ అక్కినేని ప్రస్తావిస్తూ, ఆయన సంగీత దర్శకుడుగా ఉన్నతమైన విలువలను సృష్టించారని శ్లాఘించారు. ఆయన అఖిలభారత ఉత్తమ సంగీత దర్శకుడుగా ఎన్నిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.

శ్రీయుతులు రెంటాల గోపాలకృష్ణ, పి. వి. నరసింహారావు శ్రీ కాంభోజ నర్సయ్య కూడా ప్రసంగించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీమతి అంజలీదేవి సమాధానమిస్తూ, గొల్లభామలో అవకాశం ఇవ్వడంద్వారా తన తలన చిత్ర జీవితానికి నాంది పలికించిన కీర్తిశేషులు శ్రీ పి. పుల్లయ్యకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు

శ్రీ ఆదినారాయణరావు జవాబిస్తూ, భక్తకుతకారామ పాత్రకు శ్రీ నాగేశ్వరరావు తప్ప మరెవ్వరూ పరిపోరన్న దృఢవిశ్వాసంతోనే తాను ఆయనను ఆ చిత్రంలో నటించమని కోరినట్టు తెలిపారు.

ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు నటన ఎంతో ఉత్తమంగా వుందని. ఈ చిత్రవిజయానికి ఇతర కళాకారులు కూడా అడుగడుగునా కృషిచేసి దోహదకారులైనారని అన్నారు

శ్రీ సీతారామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.



కట్టి సిమెంట్ కనుగొనుట కష్టం...

కాని కె.సి.పి. దుర్గా సిమెంట్‌తో కాదు. వాటి లేతరంగు కల్తీ సాధ్యపడనివ్వదు. ఒకవేళ చేసినా కనుగొనుట సులభం కనుక మీ ఊహాసౌధాలకు ప్రథమ స్థానం కె.సి.పి. దుర్గా సిమెంట్‌దే.

అత్యధిక శక్తి

శాశ్వతమైన స్థిరత్వానికీ, దృఢత్వానికీ

బీటల నిరోధి—
బీటలు కనీసం వెంట్రుకవాసి కూడా ఏర్పడవు. కట్టడములోను, ప్లాస్టరింగులోను కూడా.



కమనీయత—
చక్కని మెరుపుతో, సునుపుతో కన్నులపండువుగా నుండటం ఉన్నతమైన కె.సి.పి. దుర్గా సిమెంట్‌లకు సహజం.
ఈ సారి మీ అవసరాలకు మా సిమెంట్ వాడి చూడండి.

కె.సి.పి. దుర్గా సిమెంట్‌తో కల్తీ అస్సాధ్యం

తయారుచేయువారు:
ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్. సేల్సు ఆఫీసు విజయవాడ-3
ది కె.సి.పి. లిమిటెడ్. సిమెంట్ సేల్సు డివిజన్, 38, మౌంట్ రోడ్, మద్రాసు-6.

SISTA'S-KCP. 229.73







విపణి వీధి

విజయవాడ

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 9—

పండి 1 కి. గ్రా.	618.00
పండి 10 గ్రా.	6.25

కొబ్బరి రాయలు (1000)

జయవాడ	750.00
పాలకొల్లు	700.00
నరసాపురం	700.00

ధాన్యం

అక్కుపట్టు 100 కి. గ్రా.	—
నెంబర్లు	—

బియ్యం

అక్కుపట్టు 100 కి. గ్రా	135.00
నెంబర్లు	165.00

అపరాలు

కందులు	165.00
మినుములు	183.00
పెసలు	214.00
శనగలు	176.00
వేరుశనగ నూనె	847.60
రవియాలు	250.00

శేఖ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ జులై ఎడవ తేదీనమాట్లాడుతూ ప్రపంచ టేబ్ రంగంలో టిబోవియం పరిశ్రమ కేంద్రాన్ని స్థాపించే విషయమై ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదని ప్రకటించినట్లు తిరువేంద్రం వార్త.

నేటి రాత్రి 9-30 గంటలకు
విజయ భారతి విజయవాడ-బి;
హైద్రాబాద్-సి కేంద్రములలో
"దేవుడమ్మ"
చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం
వినండి.

విజ్ఞప్తి

నాగార్జునసాగరు లైటు కాలువకు సంబంధించిన కంట్రాక్టరుల బిల్లుల విషయములో గవర్నరు వారి దృష్టికి తీసుకువి వెళ్ళవలసియున్నది. కావున పనిచేసి కాలువ యందు పనులుచేసి 3-4 తరగతుల కంట్రాక్టరులు అందరూ మీ. మి. పైనలు బిల్లులు ఏ సంవత్సరము నుండి రావలసినది, ఎంత సొమ్ము రావలసినది; పని పేరు, కాలువపేరు, ఎన్నో పైలు వివరములూ వ్రాసి ఈ క్రింద అడ్రసునకు పంపింపవలెను.

డి. కృష్ణంరాజు,
కంట్రాక్టరుల అసోసియేషన్ ప్రెసిడెంట్.
P.O. వినుకొండ, గుంటూరు జిల్లా.

పొన్నూరు మునిసిపాలిటీ
టెండరు నోటీసు

Roc No 147/73 e2 తి. 6-7-73

1973-74వ. సంవత్సరమునకు కావలసిన ఈ దిగువ పదహారించిన వివరములు సప్లయి చేయుటకు తి. 27-7-73 శుక్రవారము సాయంత్రము 4.00 గం.ల వరకు సీలు చేయబడిన టెండర్లు మున్సిపల్ కమీషనరుగారిచేగాని లేదా వారి అనుమతిపొందినవారిచేగాని స్వీకరింపబడి తిరిగి అదే రోజు సాయంత్రము 4-30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును.

టెండరు పరతులు తదితర వివరములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును. టెండరు పెడ్యూల్సునకు రు 1-0.లు మున్సిపల్ ట్రెజరీలో తి. 25-7-73 లోపల చెల్లించి పొందవచ్చును.

వ.నెం.	సప్లయి వివరము	చెల్లింపవలసిన ధరావతు
(1)	(2)	(3)
		రు.
1.	1973-74 సంవత్సరమునకు కావలసిన సున్నము సప్లయిచేయుట	50/-
2.	1973-74 సంవత్సరమునకు కావలసిన దిప్పు బిన్నులు సప్లయి చేయుట	50/-
3.	1973-74 సంవత్సరమునకు కావలసిన 3 ఎడ్లబండి — 3 డ్రియువరు	50/-
4	1973-74 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	150/-
5	1973-74 సంవత్సరమునకు కావలసిన నీళ్ళరంపపు సామాన్లు సప్లయి చేయుట	50/-
6.	1973-74 సంవత్సరమునకు కావలసిన R. C. C. పైపులు సప్లయి చేయుట	100/-

(సం.) ఎస్. పి. సాంబశివరావు నాయుడు,
కమీషనర్, మరియు స్పెషల్ ఆఫీసరు.

సింధికేట్ బ్యాంక్

31 డిసెంబరు, 1972 నాటికి సంగ్రహ బాలెన్స్ షీటు

(సమీప రూపాయికి రుదింపబడినది)

కాపిటల్ మరియు లయబిలిటీస్	
1. కాపిటల్ (పూర్తిగా కేంద్ర ప్రభుత్వం స్వంతమైనది)	1,41,97,104
2. రిజర్వ్ ఫండ్ మరియు ఇతర రిజర్వ్‌లు	2,14,83,700
3. డిపాజిట్లు మరియు ఇతర అకౌంట్లు	271,14,26,374
4. ఇతర బ్యాంకింగ్ కంపెనీలు; ఏజెంట్లు వగైరాల మండి తీసుకున్న అప్పులు	84,61,800
5. చెల్లింపవలసిన బిల్లులు	2,71,29,090
6. కాంట్రాక్టరాలు తక్కువ కొరకు బిలులు మరియు రావలసిన బిల్లులు	14,83,13,591
7. ఇతర లయబిలిటీస్	20,64,55,447
8. కాంట్రాక్టరాలు, అంగీకరింపులు, ఎండార్స్‌మెంట్స్ మరియు ఇతర అప్లికేషన్స్	9,76,65,716
9. కేంద్ర ప్రభుత్వమునకు ట్రాన్స్‌ఫర్ చేయవలసిన బ్యాలన్సు	23,40,704
మొత్తం రు	323,77,79,526

ఆస్తి మరియు అస్సెట్స్	
1 నగదు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వున్నది	23,90,74,498
2. ఇతర బ్యాంకులతో బ్యాలెన్స్	3,82,24,781
3. మనీ ఎట్ కాల్ మరియు షార్ట్ నోటీసు	30,00,000
4. పెట్టుబడులు	76,99,71,228
5 అడ్వాన్సులు (సర్వీజెడ్ మరియు వాలు చెడ్ బిలులతో కలుపుకొని)	179,09,90,955
6 కాంట్రాక్టరాల కారం రావలసిన బిల్లులు తక్కువ కొరకు వున్న బిల్లులు	14,83,13,591
7. కాంట్రాక్టరాల అంగీకరింపులు మరియు ఎండార్స్‌మెంట్స్ & ఇతర అప్లికేషన్స్ కొరకు కాపిటలైజుచేయబడ్డ లయబిలిటీస్	9,76,65,713
8. ప్రిమిసెస్ లేస్ డిప్రిసియేషన్	97,59,421
9. ఫర్నిచర్, ఫిట్టింగ్స్ వగైరాలపై డిప్రిసియేషన్	1,67,62,164
10 ఇతర అస్సెట్స్	12,75,59,670
11 కైయిమ్స్‌లేని డిప్రిసియేషన్ పంతాన్ని కొరకు పొందిన నష్ట — బ్యాంకింగ్ అస్సెట్స్	4,09,612
	రు. 323,77,79,526

హెడ్ ఆఫీసు: మణిపాల్ (మైసూర్ స్టేట్)
580 కి పైగా బ్రాంచీలు

కె. కె. పాయ్,
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్.

డా॥ రాయ్
గుప్తరోగముల
నివారణనిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

ప్రపంచములో ఎంతోమంది స్త్రీలు — పురుషులు రోగము. సౌందర్యము ఉండికూడ బలహీనత ఉండడమువల్ల జీవితముయొక్క ముఖ్యమైన సుఖమును పొందలేకపోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో నిర్మించిన మందులను వారి జీవితంయొక్క సంపూర్ణసుఖమునుపొందండి. వరములు బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రము లచే బాగుచేయబడును

సంప్రదించువేళలు : ఉ॥ 8-00 నుండి 1-00; సా॥ 4-00 నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ—3
ఫోన్ 74658 [ఆదివారంరోజు కూడ తెరచి వుంచబడును]

ప్రీమియర్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు
సహాయము కొరకు 70 మైళ్ళ లోపు సమీపాన

14	17	20	11
21	18	15	16
23	24	13	10
12	11	22	25



మొదటి బహుమతి : ఒక స్టూడియో వెన్నా లేక అల్విన్ రిఫ్రిజిరేటరు లేక టెలివిజన్ సెట్టు రెండవ బహుమతి : ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. మూడవబహుమతి : (100 టోషిబా జపాన్ మోడల్ 3 బాండ్ ఆర్ వరల్ ట్రాన్సిస్టర్ ధర 275/-లో సగం ధర. ప్రతి కుటుంబమునకు కావలసిన జీవిత కాలపు బహుమతి. 6 (ఆరు)నుంచి 21 (ఇరువది ఒకటి)వరకుగల అంకెలను పై బాళీలులో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 54 (యాభై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకవారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఎంట్రీకు వాడా కాగితము ఉపయోగించాలి.

ఆఖరి పోస్టింగ్ తేది: 27-7-73 ఫలితంతేది: 30-7-73

పోటీకి నిబంధనలు : 1) ప్రమోట్ల తీర్మానము బాయిమైనది చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైనవిధి. (2) ఎంట్రీల యొక్క పత్రమును ఆఫిషియల్ పీలు సొల్యూషన్‌తో సరిపోల్చి జాగ్రత్తగా చూడబడును. (3) నగదు బహుమతి ఇవ్వబడదు. (4) మొదటిబహుమతి : (1) ఆఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి : 1 పై మూడు అక్షరాలు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతి (100) మా ఆఫిషియల్ సొల్యూషన్‌తో ఏ పదునతో నైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు పదవ బహుమతులు వాయిదాలు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్స్ ఫీజు భరించవలయును. 8 పరిశీలించు కొరకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) టేటింగ్ లేక నిబంధనల కాపీ పరిష్కర్తలో ఉచితంగా ఉంచుకొండి.

PROEFIT CIR LE (AJ-54) P. O Lox No 1430, DELHI-6

క్రాంప్టన్ ఇంజనీరింగ్‌వారివద్దనుండి
కాలానికి తగిన రెండు ఫానులు



ఈ కాలానికి తగుగుణ్యమైన సమానా. ప్రెస్టిటన్ రెగ్యులేటర్. రెక్కలు, రక్షణ చట్రంయొక్క ఫిల్ అత్యధికమైన గాలినిచ్చేటట్లు నిర్మించబడ్డాయి.

ఒక్కొక్క ఫాన్ నాజూకుగా, కన్నుల కింపుగా వుంటుంది. ఒక్కొక్కటి సాంకేతిక వైశిష్ట్యముతో తయారుచేయబడింది. కాపెల్స్ ఫాన్‌లు ఇప్పుడు రెక్కలు మొదలు మోటారు వరకు పూర్తిగా సరికొత్త నమూనాలో తీర్చిదిద్దబడ్డాయి. అందువల్ల అవి చూపులకు సుందరంగా వుండడమే గాకుండా శ్రేష్ఠంగా పని చేస్తాయి.

నాజూకైన ఆకృతి, నిశ్శబ్దంగా ఎక్కువ గాలినిచ్చే శక్తి—తక్కువ కరెంటు ఖర్చు—ప్లస్ శ్రేష్ఠమైన ఫాన్‌లో మీరు కోరే విశిష్ట లక్షణాలన్నీ—ప్లస్ ఉన్నతమైన సర్వీసింగ్ సౌకర్యం—కాపెల్స్ ఫాన్‌లు మరియు క్రాంప్టన్ ఇంజనీరింగ్‌వారి సేవల మద్దతు వుంది.

తయారుచేయువారు:
హావ్‌వెల్ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్, పూనా-14
అమ్మకానారు, మైసూరు, కేరళ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు
పంపిణీదారులు:
ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
49/51, సెకండ్‌లైన్ బీచ్, పోస్టుబాక్సు నెం. 205
మద్రాసు 600001
బ్రాంచీలు: బెంగుళూరు—కోయంబత్తూరు—ఎర్నాకులం—మదురై—సికింద్రాబాదు—విజయవాడ



CE/761

కృతజ్ఞతలు

మాచిత్ర
శతదినోత్సవానికి మమ్మల్ని
ఆహ్వానించి ఆదరించి
అభిమానించిన
పంపిణీదారులకు.....
థియేటర్ల యాజమాన్యానికి.....
అశేషప్రేక్షక లోకానికి....

110
వ. రోజు

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు

నిర్మాత
కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
దాసరి నారాయణరావు

RamaRao Arts

రూ. 1116/- బహుమతి
పిల్లలు, పెద్దలు, అందరూ
పాల్గొనటానికి వీలున్న
సరికొత్త పోటీ
వివరాలు
120 వ. రోజున

విడుదల: ఆంధ్ర: తారకరామ నైజాం: నవభారత్ నైజాం: శ్రీతారకరామ
THARAKARAMA

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao